క్లుప్తంగా

బంగ్లా నిర్మాణ పనుల పరిశీలన



బంగ్లా నిర్మాణ ప్రాంతాన్ని పరిశీలిస్తున్న కమిషనర్ అదితి సింగ్

తిరుపతి తుడా: మున్సిపల్ కార్పొరేషన్ నిర్మిస్తున్న బంగ్లా నిర్మాణ పనులను కమిషనర్ అదితి సింగ్ గురువారం అధికారులతో కలిసి పరిశీలించారు. కమిషనర్ బంగ్లా నిర్మాణ పనులను పరిశీలించి వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులకు ఆమె సూచించారు. తిరుపతి ఎస్వీ యూనివర్సిటీ ప్రాంగణంలో మునిసిపల్ కార్పొరేషన్‌కి చెందిన స్థలంలో కమిషనర్ బంగ్లాను నిర్మిస్తున్నారు. ఈ నిర్మాణ పనులను కమిషనర్ పరిశీలించారు. ఇప్పటికే మొదటి స్లాబ్ పూర్తయిందని, రెండవ స్లాబ్ నిర్మాణ పనులు చేపడుతున్నట్లు ఇంజినీరింగ్ అధికారులు కమిషనర్‌కు తెలియజేశారు. సూపరింటెండెంట్ ఇంజినీర్ తిరుమాలిక మోహన్, మున్సిపల్ ఇంజినీర్ వెంకట్రామిరెడ్డి, రెవెన్యూ అధికారి సేతుమాధవ్ పాల్గొన్నారు.

సెర్ఫ్ ఉద్యోగుల సమ్మె విరమణ

తిరుపతి అర్బన్: సమస్యల పరిష్కారంపై ప్రభుత్వంతో జరిపిన చర్చలు సఫలం కావడంతో సమ్మె విరమిస్తున్నట్లు ఆంధ్రప్రదేశ్ పేదరిక నిర్మూలన సంస్థ (సెర్ఫ్) ఉద్యోగుల జేఏసీ సెక్రటరీ జనరల్ టి.ధనుంజయరెడ్డి తెలిపారు. సమస్యలు పరిష్కరించాలని కోరుతూ తొమ్మిది రోజులుగా సమ్మె చేస్తున్నట్లు తెలిపారు. విజయవాడలో గురువారం ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి, విద్యాశాఖామంత్రి బొత్స సత్యనారాయణతో జరిపిన చర్చలు సఫలం అయ్యాయని పేర్కొన్నారు. ఈ క్రమంలో సమ్మె విరమిస్తున్నట్లు వెల్లడించారు. ఈ మేరకు ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు.

ప్రభుత్వ ప్రాధాన్యత అంశాలపై దృష్టి పెట్టండి

తిరుపతి అర్బన్ : ప్రభుత్వ ప్రాధాన్యత అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కేఎస్ జవహర్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. ఆయన గురువారం విజయవాడ నుంచి వర్చువల్ పద్ధతిలో రెవెన్యూ ఫేజ్-3కి సంబంధించి రీసర్వే, ఇనామ్, అసైన్డ్ భూములు, మహిళా శిశు సంక్షేమ శాఖ, ఆరోగ్యం, వైద్యం, కుటుంబ సంక్షేమం, జగనన్న ఆరోగ్య సురక్ష, ఆరోగ్యశ్రీ, ఉపాధి హామీ, తాగునీటి సమస్యలు, పదో తరగతి, ఇంటర్ పరీక్షల నిర్వాహణ తదితర అంశాలపై చర్చించారు. జిల్లాలో సాధించిన ప్రగతి వివరాలను తెలుసుకున్నారు. తిరుపతి జిల్లా జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్, డీఆర్వో పెంచల కిషోర్ పలు విషయాలను తెలియజేశారు. కార్యక్రమంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ భవానీ శంకర్, డీఈవో వి.శేఖర్, ఐసీడీఎస్ పీడీ జయలక్ష్మి, డ్వామా పీడీ శ్రీనివాస ప్రసాద్, సర్వే జిల్లా అధికారి జయరాజ్, జిల్లా ఆరోగ్యశ్రీ మేనేజర్ శివకుమార్, జగనన్న ఆరోగ్య సురక్ష నోడల్ ఆఫీసర్ తేజస్విని తదితరులు పాల్గొన్నారు.

దుకాణంలో అగ్నిప్రమాదం



తిరుపతి క్రైమ్: నగరంలోని ఆటోమొబైల్ షాప్‌లో జరిగిన అగ్నిప్రమాదం రూ.లక్ష ఆస్తినష్టం జరిగిన సంఘటన గురువారం చోటు చేసుకుంది. అగ్నిమాపకశాఖ అధికారులు కథనం మేరకు.. మహతి ఆడిటోరియం ఎదురుగా ఉన్న ఆటోమొబైల్ షాప్ షాపు వెనుక వైపు చెత్తను డంపు చేసేవారు. అయితే ప్రమాదవశాత్తు అది అంటుకోవడంతో చుట్టుపక్కల స్థానికులు ఫైర్ ఇంజిన్‌కు సమాచారం ఇచ్చారు. ఘటనా స్థలానికి చేరుకున్న అగ్నిమాపక శాఖ అధికారులు హుటాహుటిన మంటలు అదుపు చేశారు. ఈ ప్రమాదంలో సుమారు రూ.లక్ష విలువ చేసే సామగ్రి కాలిపోయినట్టుగా ఫైల్ అధికారులు తెలిపారు.

జీవకోనలో వృద్ధురాలికి పింఛన్ అందజేస్తున్న ఎమ్మెల్యే భూమన కరుణాకరరెడ్డి, ఎంపీ గురుమూర్తి, పార్టీ నగర అధ్యక్షులు పాలగిరి ప్రతాప్‌రెడ్డి, సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరిస్తున్న ప్రజాప్రతినిధులు





పేదలకు చంద్రబాబుకు మధ్య సమరం

- పేదల పక్షపాతి జగనన్నను మళ్లీ గెలిపించుకుందాం
- ఎన్నికల సీజన్‌లో వచ్చే నాయకులను నమ్మి మోసపోవద్దు
- ఎమ్మెల్యే భూమన కరుణాకర రెడ్డి

తిరుపతి మంగళం : పేదల పక్షపాతి జగన్‌కు, పెత్తందారులకు కొమ్ముకాసే చంద్రబాబుకు మధ్య ఎన్నికల సమరం జరగనుందని టీటీడీ చైర్మన్, తిరుపతి ఎమ్మెల్యే భూమన కరుణాకరరెడ్డి తెలిపారు. తిరుపతిలోని 18, 21, 22, 49వ డివిజన్లలో గురువారం నిర్వహించిన 'ఏపీకి జగనే ఎందుకు కావాలంటే' కార్యక్రమానికి ఎమ్మెల్యేతోపాటు ఎంపీ గురుమూర్తి, పార్టీ నగర అధ్యక్షులు పాలగిరి ప్రతాప్‌రెడ్డి హాజరయ్యారు. ముందుగా జగనన్న అందించిన సంక్షేమ పథకాల బోర్డులను ఆవిష్కరించి, అక్కడ ఏర్పాటు చేసిన పార్టీ జెండాను ఎగురవేశారు. అనంతరం ఎమ్మెల్యే కరుణాకరరెడ్డి మాట్లాడుతూ ఎన్నికల సీజన్‌లో మాత్రం వచ్చి ఓట్ల కోసం మాయమాటలు చెప్పే చంద్రబాబును నమ్మి మోసపోవద్దని తెలిపారు. నిరంతరం ప్రజా సంక్షేమం కోసం కృషి చేస్తున్న ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి అని స్పష్టం చేశారు. చంద్రబాబు మాయమాటలు చెప్పడం తప్ప ఏనాడైనా ప్రజలకు ఒక్క సంక్షేమ పథకం అందించారా? అని ప్రశ్నించారు. వచ్చే ఎన్నికల్లో ప్రజలను మళ్లీ మోసగించడానికి చంద్రబాబు పవన్‌కల్యాణ్‌తో జతకడుతున్నాడని చెప్పారు. చంద్రబాబు, పవన్ కల్యాణ్ ఎన్నికల సీజన్‌లో మాత్రం ఇక్కడ కనిపిస్తారని మిగతా రోజుల్లో పక్క రాష్ట్రంలో ఉంటారని చెప్పారు. ఇలాంటి సీజనల్ నాయకులకు ప్రజలు బుద్ధి చెప్పాలని కోరారు. జగనన్న మళ్లీ సీఎం అయితేనే సంక్షేమ పథకాలన్నీ కొనసాగుతాయన్న విషయం అందరూ గుర్తుంచుకోవాలని చెప్పారు. జగనన్న పేదలందరికీ మేలు చేసి ఉంటేనే వైఎస్సార్‌సీపీకి ఓట్లు వేసి గెలిపించండని అభ్యర్థించారు. అనంతరం ఎంపీ మద్దిల గురుమూర్తి మాట్లాడుతూ జగనన్న అధికారంలోకి వచ్చాక ప్రజాసంక్షేమమే పరమావధిగా పాలన సాగిస్తున్నారన్నారు. జగనన్న అధికారంలో ఉంటే పేదలంతా సుభిక్షంగా జీవిస్తారన్నారు. దేశ రాజకీయ చరిత్రలోనే ఇంతవరకు ఏ నాయకుడికీ సాధ్యం కానన్ని సంక్షేమ పథకాలను అందించిన గొప్ప నాయకుడు జగనన్న అన్నారు. తిరుపతిలో జరుగుతున్న అభివృద్ధిని చూసి రాష్ట్రంలో జగనన్న పాలన, తిరుపతిలో కరుణన్న పాలన ఎలా ఉందో అర్థమవుతుందన్నారు. వచ్చే ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీకి ఓట్లు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకులు దొడ్డారెడ్డి సిద్దారెడ్డి, దేవదానం, క్లస్టర్ ఇన్‌చార్జ్‌లు సురేంద్రరెడ్డి, బాలిశెట్టి కిషోర్, వాసుయాదవ్, పడమటి కుమార్, కార్పొరేటర్లు ఈశ్వరమ్మ, సునీత, నరేంద్ర, పార్టీ నాయకులు డిష్ చంద్ర, రెడ్డప్పరెడ్డి, రమణమ్మ, మురళి తదితరులు పాల్గొన్నారు.

అవ్వా తాతల ముఖాల్లో ఆనందం

జగనన్న అందిస్తున్న రూ.3వేల పెన్షన్‌తో అవ్వా తాతల ముఖాల్లో ఎంతో సంతోషం కనిపిస్తోందని ఎమ్మెల్యే భూమన కరుణాకరరెడ్డి చెప్పారు. జీవకోనలో గురువారం పింఛనుదారులకు రూ.3వేల పింఛన్‌ను ఎమ్మెల్యేతోపాటు ఎంపీ గురుమూర్తి, పార్టీ నగర అధ్యక్షులు పాలగిరి ప్రతాప్‌రెడ్డి కలిసి అందజేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో సంక్షేమ పథకాల ద్వారా రాష్ట్ర ప్రజలకు రూ.3.4లక్షల కోట్లను అందిస్తున్న ఏకైక నాయకుడు జగనన్న అన్నారు. ప్రతి ఏడాది రూ.250 చొప్పున పెంచుతూ రూ.2 వేల నుంచి రూ.3వేలు పెన్షన్ అందించిన గొప్ప మనసున్న నేత సీఎం జగన్ అని కొనియాడారు. ప్రతి నెలా 1వ తేదీ ఉద్యోగులకు జీతాలు ఇచ్చినట్లుగా పింఛనుదారులకు వలంటీర్లు ఇంటివద్దకే వెళ్లి పింఛను మొత్తం అందజేస్తున్నారన్నారు. అనంతరం ఎంపీ గురుమూర్తి మాట్లాడుతూ ఏదైనా సరే జగనన్న చెప్పాడంటే..చేస్తాడంతే అన్నారు. గతంలో చంద్రబాబు పాలనలోలాగా జన్మభూమి కమిటీలు, దళారీ వ్యవస్థలా కాకుండా సచివాలయ వ్యవస్థను తీసుకొచ్చి తద్వారా ప్రతి పేదవాడి ముంగిటకే సంక్షేమ పథకాలు, పింఛన్‌ను అందిస్తున్న గొప్ప నాయకుడు జగనన్న అన్నారు. అలాంటి నాయకుడికి అవ్వా, తాతలు అండగా నిలబడి మీ మనవడు జగనన్నకు ఓట్లు వేసి గెలిపించాలని కోరారు.

అన్ని సదుపాయాలతో టీటీడీ ఉద్యోగుల వార్షిక క్రీడలు



మాట్లాడుతున్న చీర్ల కిరణ్

తిరుపతి(అలిపిరి): అన్ని సదుపాయాలతో టీటీడీ ఉద్యోగుల వార్షిక క్రీడలు ఈనెల 15వ తేదీ అనంతరం టీటీడీ పరిపాలనా భవనం పరేడ్ మైదానంలో నిర్వహించనున్నట్లు టీటీడీ ఎంప్లాయిస్ బ్యాంకు, టీటీడీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు చీర్ల కిరణ్ అన్నారు. ఉద్యోగుల వార్షిక క్రీడలకు సంబంధించి గురువారం టీటీడీ చీఫ్ ఇంజినీర్ చాంబర్‌లో సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ వార్షిక క్రీడలను మూడు విభాగాలుగా విభజించి పోటీలు జరపాలని, 40 ఏళ్లలోపు, 40 నుంచి 50 ఏళ్ల లోపు, 50 నుంచి 60 ఏళ్లలోపు ఉద్యోగులను విభజించి పోటీలు నిర్వహించాలన్నారు. అన్ని క్రీడలు సజావుగా జరగడానికి అనువుగా ఆ క్రీడలకు సంబంధించిన కోర్టులు, మైదానం సిద్ధం చేయాలని కోరారు. ఉద్యోగులకు కావాల్సిన తాగునీరు, మజ్జిగ, భోజనం, వైద్య సదుపాయాలను ఏర్పాటు చేయాలని చెప్పారు. విజేతలకు మొదటి బహుమతిని రూ.2 వేల నుంచి రూ.2500కు పెంచాలని, రెండో బహుమతిగా రూ.1800 నుంచి రూ.2,200, మూడో బహుమతిని రూ.1600 నుంచి రూ. 2 వేలకు పెంచాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన 'ఆడుదాం-ఆంధ్ర' లో పాల్గొన్న క్రీడాకారులకు టీ షర్టు, క్యాప్‌లు ఇచ్చిన విధంగా టీటీడీ ఉద్యోగులకు అందించాలని సూచించారు.

పచ్చని తోరణాలు.. ఆత్మీయ పలకరింపులు

- వేదాంతపురంలో చెవిరెడ్డి లక్ష్మి పర్యటన

తిరుపతి రూరల్: ఊరంతా పచ్చని తోరణాలు.... అడుగు అడుగులో ఆత్మీయ పలకరింపులు...గడప గడపలో ప్రభుత్వ సంక్షేమ ఫలాలతో పెల్లుబికుతున్న ఆనందాల కేరింతలతో చంద్రగిరి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి సతీమణి చెవిరెడ్డి లక్ష్మికి వేదాంతపురంలో అపూర్వ ఆదరణ లభించింది. పంచాయతీ సర్పంచ్ చెరుకుల జనార్దన్‌యాదవ్, ఎంపీటీసీ చెరుకుల కృష్ణవేణి, పార్టీ పంచాయతీ అధ్యక్షుడు చిరంజీవిరెడ్డి ఆధ్వర్యంలో గురువారం చెవిరెడ్డి లక్ష్మి వేదాంతపురం పంచాయతీలో గడప గడపకు ఆత్మీయ పలకరింపు కార్యక్రమాన్ని చేపట్టారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి చేపట్టిన సంక్షేమ కార్యక్రమాలు, ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి ఆధ్వర్యంలో చేసిన అభివృద్ధిని కరపత్రాల ద్వారా వివరిస్తూ గడప గడపకు కార్యక్రమాన్ని చేపట్టారు. ముందుగా గ్రామ దేవతలకు ప్రత్యేక పూజలు చేసిన ఆమె, అక్కడి మహిళలకు నమస్కరిస్తూ గడపగడపకు వెళ్లారు. స్థానికులతో మమేకమై జగనన్న ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలు, ఎమ్మెల్యే చెవిరెడ్డి చేసిన మేలును వివరిస్తూ వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. తమ ఇంటి ముందుకు వచ్చిన చెవిరెడ్డి లక్ష్మికి నుదుట కుంకుమబొట్టు పెట్టి సాదరంగా ఆహ్వానిస్తూ తమ కష్టాలు పంచుకున్నారు. అడగకుండానే అన్నీ ఇచ్చే చెవిరెడ్డి లాంటి నాయకుడు దొరకడం తమ అదృష్టమని, రానున్న ఎన్నికల్లో ఆయన కుమారుడు, పిలిస్తే పలికే యువ నాయకుడు చెవిరెడ్డి మోహిత్‌రెడ్డిని ఆదరిస్తామని స్థానికులు చెవిరెడ్డి లక్ష్మికి స్పష్టం చేశారు. చెవిరెడ్డి లక్ష్మి గడప గడపకు ఆత్మీయ పలకరింపు కార్యక్రమానికి రావడంతో స్థానికులు ఆమెకు పూల వర్షం కురిపిస్తూ గ్రామ శివార్ల నుంచి ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ చెరుకుల జనార్ధన్‌యాదవ్, ఎంపీటీసీ కృష్ణవేణి, పార్టీ అధ్యక్షుడు చిరంజీవిరెడ్డి, చంద్రముదిరాజ్, మాజీ ఎంపీటీసీ ప్రసాద్, రాము, గంగిరెడ్డి, గ్రామస్తులు పాల్గొన్నారు.



వేదాంతపురంలో ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను వివరిస్తున్న చెవిరెడ్డి లక్ష్మి

ప్రాంగణ ఎంపికల్లో విద్యార్థినుల ప్రతిభ

తిరుపతి సిటీ : పద్మావతీ వర్సిటీ స్కూల్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ మెకానికల్ విభాగానికి చెందిన ముగ్గురు విద్యార్థినులు గురువారం స్కంబర్గర్ కంపెనీ నిర్వహించిన ఇంటర్వ్యూల్లో 8 లక్షల వార్షిక జీతంతో ఉద్యోగాలు సాధించారు. వర్సిటీ వీసీ భారతి, రిజిస్ట్రార్ రజినీ, అధ్యాపకులు ఎంపికైన విద్యార్థినులను, కంపెనీ హెచ్ ఆర్ మేనేజర్ పియానోను అభినందించారు.

ఎన్నికల కోసమే ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెట్

తిరుపతి కల్చరల్: సార్వత్రిక ఎన్నికల కోసమే నరేంద్రమోదీ ప్రభుత్వం ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెట్ ప్రవేశపెట్టిందని సీపీఐ జాతీయ కార్యదర్శి కె.నారాయణ ఆరోపించారు. తిరుపతిలోని సీపీఐ కార్యాలయంలో ఆయన గురువారం సాయంత్రం మీడియా సమావేశంలో మాట్లాడారు. ఓట్ ఆన్ అకౌంట్ సందర్భంగా ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అందమైన భాషతో అబద్దాలు చెప్పారన్నారు.

ఉన్నతాధికారులతో కలెక్టర్

తిరుపతి అర్బన్ : జిల్లా కలెక్టర్ జి.లక్ష్మీషా గురువారం విజయవాడలో పలువురు ఉన్నతాధికారులను మర్యాదపూర్వకంగా కలిశారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కేఎస్ జవహర్‌రెడ్డి, రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్‌కుమార్ మీనా, ఆర్థికశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి షంషేర్ సింగ్ రావత్‌ను కలిశారు. తిరుపతి జిల్లా అభివృద్ధిలో పలు అంశాలను వారికి వివరించారు. ఈ క్రమంలో 2013లో ఐఏఎస్ బ్యాచ్‌కి చెందినప్పటికీ కలెక్టర్‌గా తొలిసారి బాధ్యతలు స్వీకరిస్తున్న నేపథ్యంలో వారు కలెక్టర్‌ను అభినందించారు.





చీఫ్ సెక్రటరీ కేఎస్ జవహర్‌రెడ్డి, ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్‌కుమార్ మీనాను కలిసిన జిల్లా కలెక్టర్ లక్ష్మీషా

సంక్షేమానికి నిలువెత్తు నిదర్శనం జగనన్న

భాకరాపేట: సంక్షేమానికి నిలువెత్తు నిదర్శనం జగనన్న అని చిన్నగొట్టిగల్లు ఎంపీపీ బాలం యుగంధర్‌రెడ్డి, చెవిరెడ్డి ఆకాష్‌రెడ్డి పేర్కొన్నారు. గురువారం చిన్నగొట్టిగల్లు మండలం భాకరాపేట పంచాయతీలో పల్లెబాట కార్యక్రమాన్ని స్థానిక సర్పంచ్ సాకిరి భూపాల్ ఆధ్వర్యంలో చేపట్టారు. పల్లెబాటలో ఇంటింటికి వెళ్లిన ఎంపీపీ, సర్పంచ్, వైఎస్సార్‌సీపీ నాయకులకు ఘన స్వాగతం పలుకుతూ హారతులు పట్టారు. ఎంపీపీ యుగంధర్‌రెడ్డి, చెవిరెడ్డి ఆకాష్‌రెడ్డి గడప గడపకు వెళ్లి జగనన్న చేపట్టిన సంక్షేమ పథకాలు అందుతున్నాయా అంటూ ఆరా తీశారు. సచివాలయ సిబ్బంది, వలంటీర్లు అందుబాటులో ఉన్నారా అంటూ గ్రామ ప్రజలను అడిగారు. స్థానిక ప్రజలు సచివాలయ వ్యవస్థ, వలంటీర్లు వచ్చినప్పటి నుండి ఆఫీసులు చుట్టూ తిరిగే పని లేకుండా పోయిందని, తమ పనులు తాము చేసుకుంటున్నామని, మంచి మనస్సుతో మంచి పాలన జగనన్న అందిస్తున్నాడంటూ ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు. ఎంపీపీ మాట్లాడుతూ జగనన్న అందించిన సంక్షేమం ప్రతి ఇంటికి అందడం ద్వారా ప్రజల మోములో చిరునవ్వులు కనిపిస్తున్నాయన్నారు. ఎమ్మెల్యే చేపట్టిన అభివృద్ధి ద్వారా గ్రామాల్లో కనీస మౌలిక వసతులు ఏర్పాటయ్యాయని చెప్పారు.

మళ్లీ సీఎంగా జగనన్నకే పట్టాభిషేకం

- జగనన్న పాలనలో సుభిక్షంగా ప్రజలు
- రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే జగనన్న ఉండాలంతే
- వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో విజయం మనదే..
- వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమంలో తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి

పాకాల: ప్రజల అభివృద్ధిని ఆకాంక్షించే సైనికుడు, పడిలేచిన కెరటం, రాయలసీమ ముద్దుబిడ్డ మన రాష్ట్ర ముఖ్యమంత్రి జగనన్నకే మళ్లీ పట్టాభిషేకమని తుడా చైర్మన్, చంద్రగిరి వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి తెలిపారు. మండలంలోని మొగరాల, మద్దినాయనపల్లి, గానుగపెంట, పెద్దరామాపురం పంచాయతీల్లో గురువారం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన మోహిత్ రెడ్డిని మండల వైఎస్సార్‌సీపీ నాయకులు ఘనంగా స్వాగతం పలికారు. భారీగా టపాసులు పేల్చి, పూలు జల్లుతూ, సంతోషంగా స్వాగతం పలికారు. అలాగే మహిళలు మంగళ హారతులు పట్టి, గుమ్మడి కాయలతో దిష్టి తీసి, గజమాలలు వేసి, శాలువాలు కప్పి ఆప్యాయంగా స్వాగతించారు. అలాగే అన్ని పంచాయతీల్లో ఏర్పాటు చేసిన ప్రభుత్వ సంక్షేమ పథకాల జాబితా బోర్డులను, వైఎస్సార్ సీపీ జెండాలను ఆవిష్కరించారు. ప్రతీ పంచాయతీలో మేళతాళాలు, మంగళ వాయిద్యాలతో అపూర్వ స్వాగతం లభించింది.



ప్రజలకు అభివాదం చేస్తున్న తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి

మా ప్రభుత్వం.. మా చేతికి సంక్షేమ పథకం

రాష్ట్రంలో ప్రజలు జగనన్న పాలనలో సుభిక్షంగా ఉన్నారని, పల్లెల్ని, పట్టణాలను అభివృద్ధి పథంలో పరుగులు పెట్టించారని చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమంలో పేర్కొన్నారు. ప్రజలంతా తమ ఇంటికి ప్రభుత్వం వచ్చిందని, తమ చేతికి సంక్షేమ పథకాలు అందించిందని గర్వపడుతున్నారని సంతోషం వ్యక్తం చేశారు. పడిలేచిన కెరటంలా ప్రజలకు ఏదో చెయ్యాలనే ఆకాంక్షతో దేశంలో ఎక్కడా లేనన్ని పథకాలు ప్రవేశపెట్టి ప్రజలను ఆర్థికంగా ఆదుకుని వారి గుండెల్లో చిరస్థాయిగా చెరగని స్థానాన్ని జగనన్న సొంతం చేసుకున్నారని తెలిపారు. ప్రజలకు నేనున్నా అంటూ భరోసా కల్పించి అక్కచెల్లెమ్మలకు ఆసరా, విద్యార్థులకు విద్యా దీవెన, అమ్మలకు అమ్మ ఒడి, అవ్వా తాతలకు పింఛన్‌లతోపాటు అనేక పథకాలను ప్రవేశ పెట్టి ఆంధ్రరాష్ట్ర ప్రజల తలరాతలను మార్చిన ఏకైక నాయకుడు మన జగనన్న అని తెలిపారు. రాష్ట్రంలో అభివృద్ధి జరగాలన్నా, సంక్షేమ పాలన కొనసాగాలన్నా మళ్లీ జగనన్న సీఎం కావాలని, అందుకు ప్రతీ ఒక్కరు సైనికుల్లా కష్టపడి పార్టీని అధికారంలోకి తీసుకుని రావాలని తెలిపారు. ప్రజలకు ఏర్పాటు చేసిన భోజనాలను మోహిత్‌రెడ్డి చేతుల మీదుగా వడ్డించారు.

'నాన్నారం కథలు' పుస్తకావిష్కరణ రేపు

తిరుపతి కల్చరల్: ప్రముఖ రచయిత ఆర్‌సీ.కృష్ణస్వామి రాజు రచించిన బాలల కథలైన నాన్నారం కథలు పుస్తకం ఆవిష్కరణ సభ శనివారం మధ్యాహ్నం నారాయణవనంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమానికి ప్రాచీన తెలుగు విశిష్ట అధ్యయన కేంద్రం సంచాలకుడు ఆచార్య మాడభూష సంపత్ కుమార్ ముఖ్య అతిథిగా, కేంద్ర సాహిత్య అకాడమీ బాలసాహిత్య పురస్కార గ్రహీత డీకే.చదువుల బాబు విశిష్ట అతిథిగా, శ్రీపద్మావతి మహిళావర్సిటీ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ దొమ్మరాజు యువశ్రీ, కేంద్ర సాహిత్య అకాడమీ యువ పురస్కార గ్రహీత పళ్లిపట్టు నాగరాజు ఆత్మీయ అతిథులుగా హాజరు కానున్నారు. పుస్తక సమీక్షకులుగా ప్రముఖ రచయిత డాక్టర్ వీఆర్.రాసాని పాల్గొంటారు. దీనికి కవులు, రచయితలు, సాహితీ అభిమానులందరూ హాజరై జయప్రదం చేయాలని పుస్తక రచయిత ఆర్‌సీ.కృష్ణస్వామి రాజు పిలుపునిచ్చారు.

ఆర్‌బీకే ఎంపీఈవో ఆత్మహత్యాయత్నం

శ్రీకాళహస్తి : మండలంలోని ఇనగలూరు ఆర్‌బీకేలో మల్టీ పర్పస్ ఎక్స్‌టెన్షన్ ఆఫీసర్ (ఎంపీఈవో) శ్రీలక్ష్మి(30) గొంతుకోసుకుని ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. తిరుపతికి చెందిన శ్రీలక్ష్మి ఇనగలూరు ఆర్‌బీకేలో ఎంపీఈవోగా పనిచేస్తున్నారు. సహజంగా ఎంపీఈవోలు ఎరువులను విక్రయించి వచ్చే నగదును ఎప్పటికప్పుడు మార్క్‌ఫెడ్ బ్యాంకు అకౌంట్‌లో జమచేయాల్సి ఉంది. గత పదిహేను రోజులు గా ఇక్కడి ఆర్‌బీకేలో రూ.73,000లకు ఎరువుల విక్రయాలు జరిగినా శ్రీలక్ష్మి నగదును జమ చేయకుండా జాప్యం చేస్తూ వచ్చారు. ఎరువుల ఎంపీఈవోలు నగదును జమచేయాలంటూ మంగళవారం వ్యవసాయాధికారి నుంచి సంబంధిత వాట్సాప్ గ్రూపులో మెసేజ్ వచ్చింది. అదేరోజు రాత్రి శ్రీలక్ష్మి గాజులమండ్యం సమీపంలో గొంతుకోసుకుని ఆత్మహత్య చేసుకుంటున్నానంటూ కుటుంబ సభ్యులకు సమాచారం అందించింది. కంగారుపడిన కుటుంబసభ్యులు అక్కడికి వెళ్లి చూడగా గొంతుకోసుకుని రక్తస్రావం జరుగుతుండడంతో రేణిగుంటలోని ఓ ఆస్పత్రికి తరలించగా, ప్రమాదం తప్పడంతో కోలుకుంటోంది. కాగా రైతుభరోసా కేంద్రంలో ఎరువులు అమ్మిన డబ్బులు బ్యాంక్ ఖాతాలో జమచేయమని అధికారులు కోరడంతో ఏమి చేయాలో తోచక తాను ఆత్మహత్యాయత్నానికి పాల్పడినట్లు శ్రీలక్ష్మి ఆస్పత్రి నుంచి ఓ వాట్సాప్ వీడియో రిలీజ్ చేయడం కొసమెరుపు.

ప్రభుత్వ సొమ్మును దోచేస్తున్న కాంట్రాక్టు సంస్థ

తిరుపతి తుడా: పేదల పెద్దాసుపత్రి రుయాలో పారిశుధ్య నిర్వహణ కోసం రాష్ట్ర ప్రభుత్వం చెల్లించే సొమ్మును సంబంధిత ఏ వన్ కాంట్రాక్ట్ సంస్థ దోచుకుంటోందని సీపీఐ, ఏఐటీయూసీ కార్యదర్శులు విశ్వనాథం, ఎన్‌డీ రవి ఆరోపించారు. పారిశుధ్య కార్మికులకు జరుగుతున్న అన్యాయాన్ని నిరసిస్తూ గురువారం రుయాలో నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. వారు మాట్లాడుతూ కార్మికుల కష్టాన్ని గుర్తించి ప్రభుత్వం రూ.16 వేల వేతనాన్ని చెల్లిస్తోందన్నారు. రుయాలో పడకల సామర్థ్యం ప్రకారం 225 మంది కార్మికులు విధులు నిర్వహించాలన్న నిబంధన ఉందన్నారు. ఈ నిబంధనకు విరుద్ధంగా సంబంధిత కాంట్రాక్ట్ సంస్థ కార్మికులు వేతనాలు చెల్లించడం లేదన్నారు. కొందరి కార్మికులకు రూ.12 వేలు, మరి కొందరికి రూ.11 వేలు చెల్లిస్తున్నారని చెప్పారు. 225 మంది విధులు నిర్వహించాల్సి ఉండగా కేవలం 90 మందితో పనులు చేయిస్తున్నారని పేర్కొన్నారు. అయితే 225 మందికి హాజరు చూపిస్తూ ప్రతి నెలా లక్షలాది రూపాయలు దోచుకున్నారంటున్నారని వారు ఆరోపించారు. ఇంత జరుగుతున్నా సంబంధిత అధికారులు తమకేం సంబంధం లేదన్నట్టు వ్యవహరించడం బాధాకరమన్నారు. ఉన్నతాధికారులు జోక్యం చేసుకుని కార్మికులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. అనంతరం రుయా సూపరింటెండెంట్ డాక్టర్ రవిప్రభును కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. నిరసన కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు రాధాకృష్ణ, చంద్రశేఖర్ రెడ్డి, రాజ, శివకుమార్, మహేంద్ర తదితరులు పాల్గొన్నారు.



రుయా వద్ద నిరసన తెలుపుతున్న ఏఐటీయూసీ నాయకులు

ఎమ్మెల్యే పెళ్లి కానుక అందజేత

భాకరాపేట : ఎర్రావారిపాళెం మండలానికి చెందిన నూతన వధూవరులకు ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి పంపిన పెళ్లి కానుకను ఆ గ్రామ ఉప సర్పంచ్ హేమంత్ కిశోర్, మండల జేసీఎస్ కన్వీనర్ పెద్దరెడ్డెప్పరెడ్డి చేతులు మీదుగా అందించారు. గురువారం పెళ్లి కుమారుడి తల్లిదండ్రులు జనాబ్, షేక్ బాబుజాన్‌లకు అందించారు. నల్ల పూసల దండ, పట్టు వస్త్రాలు, వెండి మెట్టెలు తదితర వస్తువులు, స్వీట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ సీపీ నాయకులు వెంకటమునినాయుడు, గంగిరెడ్డి, వసీంఅక్రమ్, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.



పెళ్లికానుకను అందజేస్తున్న హేమంత్‌కిశోర్, పెద్దరెడ్డెప్పరెడ్డి

క్లుప్తంగా

అంతర్జాతీయ క్రికెట్ టెస్ట్ మ్యాచ్‌కు స్కోరర్‌గా తిరుపతి వాసి

- అభినందనలు తెలిపిన చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి


షణ్ముగం

తిరుపతి రూరల్: విశాఖ పట్టణం వేదికగా ఈ నెల 2 నుంచి జరగనున్న ఇండియా–ఇంగ్లాండ్ అంతర్జాతీయ క్రికెట్ టెస్ట్ మ్యాచ్‌కు ముఖ్య స్కోరర్‌గా తిరుపతికి చెందిన కేఎం.షణ్ముగం నియమితులయ్యారు. ఎంతో ప్రతిష్టాత్మకంగా జరిగే ఈ మ్యాచ్‌కు ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ తరపున ప్రధాన స్కోరర్‌గా నియమితులయ్యాడు. షణ్ముగంను ఉమ్మడి చిత్తూరు జిల్లా బాయ్స్ అండ్ గరల్స్ క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీనివాసులు, కార్యదర్శి చెవిరెడ్డి హర్షిత్ రెడ్డితోపాటు పలువురు క్రికెట్ క్రీడాభిమానులు ప్రత్యేకంగా అభినందించారు.

ఎమ్మెల్యే పెళ్లి కానుక అందజేత


పెళ్లికానుకను అందజేస్తున్న హేమంత్‌కిశోర్, పెద్దరెడ్డెప్పరెడ్డి

భాకరాపేట : ఎర్రావారిపాళెం మండలానికి చెందిన నూతన వధూవరులకు ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి పంపిన పెళ్లి కానుకను ఆ గ్రామ ఉప సర్పంచ్ హేమంత్ కిశోర్, మండల జేసీఎస్ కన్వీనర్ పెద్దరెడ్డెప్పరెడ్డి చేతులు మీదుగా అందించారు. గురువారం పెళ్లి కుమారుడి తల్లిదండ్రులు జనాబ్, షేక్ బాబూజాన్‌లకు అందించారు. నల్లపూసల దండ, పట్టు వస్త్రాలు, వెండి మెట్టెలు తదితర వస్తువులు, స్వీట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు వెంకటమునినాయుడు, గంగిరెడ్డి, వసీంఅక్రమ్, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

సీఐగా బాధ్యతలు స్వీకరించిన రాజగోపాల్


ఎం.రాజగోపాల్

పాకాల: సీఐగా ఎం.రాజగోపాల్ పోలీస్ స్టేషన్‌లో గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాంతి భద్రతలు కాపాడేందుకు కృషి చేస్తానన్నారు. అలాగే రాత్రి సమయాల్లో ప్రత్యేకంగా గస్తీని ఏర్పాటు చేసి, ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా రక్షణ ఏర్పాట్లు చేపడుతానని పేర్కొన్నారు. గతంలో వైఎస్సార్ కడప జిల్లా ప్రొద్దుటూరు పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐగా విధులు నిర్వహించి, ప్రస్తుతం పదోన్నతిపై సీఐగా పాకాలకు బదిలీ అయినట్లు వివరించారు. చట్ట వ్యతిరేక చర్యలకు పాల్పడే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

విశ్రాంత ఉపాధ్యాయుడికి నివాళి


బాలకృష్ణ ఆత్మకు శాంతి చేకూరాలని నివాళులర్పిస్తున్న మోహిత్‌రెడ్డి

పాకాల: మండలంలోని బిల్లయ్యగారిపల్లిలో విశ్రాంత ఉపాధ్యాయుడు టి.బాలకృష్ణ అనారోగ్యంతో మృతి చెందారు. గురువారం స్థానిక గ్రామానికి చేరుకున్న తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. అనంతరం మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి, ఓదార్చారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మామిడిలో సస్యరక్షణ చర్యలు పాటించాలి

రామచంద్రాపురం: రైతులు మామిడిలో మామిడిలో సస్యరక్షణ చర్యలు పాటించాలని జిల్లా ఉద్యాన అధికారి దశరథరామిరెడ్డి అన్నారు. గురువారం మండలంలోని నడవలూరు గ్రామంలోని మామిడి తోటలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం బేనిషా, బెంగళూరు రకాల్లో మాత్రమే పూత వచ్చిందని, నీలం రకంలో పూత రాలేదని తెలిపారు. పూత రాని తోటలలో క్లోరోఫైరిఫాస్ 1.6 మిల్లీలీటర్లు, జిగురు 0.5 మిల్లీలీటర్లను ఒక లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలన్నారు.

మళ్లీ సీఎంగా జగనన్నకే పట్టాభిషేకం

- జగనన్న పాలనలో సుభిక్షంగా ప్రజలు
- రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే జగనన్న ఉండాలంతే
- వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో విజయం మనదే..
- వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమంలో తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి


ప్రజలకు అభివాదం చేస్తున్న తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి

పాకాల: ప్రజల అభివృద్ధిని ఆకాంక్షించే సైనికుడు, పడిలేచిన కెరటం, రాయలసీమ ముద్దుబిడ్డ మన రాష్ట్ర ముఖ్యమంత్రి జగనన్నకే మళ్లీ పట్టాభిషేకమని తుడా చైర్మన్, చంద్రగిరి వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి తెలిపారు. గురువారం మండలంలోని మొగరాల, మద్దినాయనపల్లి, గానుగపెంట, పెద్దరామాపురం పంచాయతీల్లో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన మోహిత్‌రెడ్డిని మండల పార్టీ నాయకులు ఘనంగా స్వాగతం పలికారు. భారీగా టపాసులు పేల్చి, పూలు జల్లుతూ, సంతోషంగా స్వాగతం పలికారు. అలాగే మహిళలు మంగళ హారతులు పట్టి, గుమ్మడి కాయలతో దిష్టి తీసి, గజమాలలు వేసి, శాలువాలు కప్పి ఆప్యాయంగా స్వాగతించారు. అలాగే అన్ని పంచాయతీల్లో ఏర్పాటు చేసిన ప్రభుత్వ సంక్షేమ పథకాల జాబితా బోర్డులను, వైఎస్సార్ సీపీ జెండాలను ఆవిష్కరించారు. ప్రతీ పంచాయతీలో మేళతాళాలు, మంగళ వాయిద్యాలతో అపూర్వ స్వాగతం లభించింది. మన ప్రియతమ నాయకుడు చంద్రగిరి ఎమ్మెల్యే డాక్టర చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి తనయుడు తమ ఇంటి ముంగిటకు వచ్చారని సంతోషంగా ఉత్సాహంతో కేకలు వేస్తూ, జై జగన్, జై చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, జై చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి అంటూ జిందాబాద్‌లు కొట్టారు.

మా ప్రభుత్వం... మా చేతికి సంక్షేమ పథకం

రాష్ట్రంలో ప్రజలు జగనన్న పాలనలో సుభిక్షంగా ఉన్నారని, పల్లెల్ని, పట్టణాలను అభివృద్ధి పథంలో పరుగులు పెట్టించారని చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమంలో పేర్కొన్నారు. ప్రజలంతా తమ ఇంటికి ప్రభుత్వం వచ్చిందని, తమ చేతికి సంక్షేమ పథకాలు అందించిందని గర్వపడుతున్నారని సంతోషం వ్యక్తం చేశారు. పడిలేచిన కెరటంలా ప్రజలకు ఏదో చెయ్యాలనే ఆకాంక్షతో దేశంలో ఎక్కడా లేనన్ని పథకాలు ప్రవేశపెట్టి ప్రజలను ఆర్థికంగా ఆదుకుని వారి గుండెల్లో చిరస్థాయిగా చెరగని స్థానాన్ని జగనన్న సొంతం చేసుకున్నారని తెలిపారు. ప్రజలకు నేనున్నా అంటూ భరోసా కల్పించి అక్కచెల్లెమ్మలకు ఆసరా, విద్యార్థులకు విద్యా దీవెన, అమ్మలకు అమ్మ ఒడి, అవ్వాతాతలకు పింఛన్‌లతోపాటు అనేక పథకాలను ప్రవేశ పెట్టి ఆంధ్రరాష్ట్ర ప్రజల తలరాతలను మార్చిన ఏకైక నాయకుడు మన జగనన్న అని తెలిపారు. రాష్ట్రంలో అభివృద్ధి జరగాలన్నా, సంక్షేమ పాలన కొనసాగాలన్నా మళ్లీ జగనన్న సీఎం కావాలని, అందుకు ప్రతీ ఒక్కరు సైనికుల్లా కష్టపడి పార్టీని అధికారంలోకి తీసుకుని రావాలని తెలిపారు. ప్రజలకు ఏర్పాటు చేసిన భోజనాలను మోహిత్‌రెడ్డి చేతుల మీదుగా వడ్డించారు.

చెవిరెడ్డి తనయుడిగా గర్వపడుతున్నా...

ప్రజల నుంచి ఆదరణ, మన్నన, ప్రశంసలు అందుకుంటున్న చంద్రగిరి ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ డాక్టర్ చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి తనయుడిగా గర్వపడుతున్నానని చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి తెలిపారు. నియోజకవర్గంలో ప్రతీ ఇంటికి చంద్రగిరి ఎమ్మెల్యే పెద్ద బిడ్డలాగా వ్యవహరిస్తారని, ఏ ఇంటిలో కష్టం వచ్చినా నేనున్నా అంటూ ఆదుకోవడం సంతోషకరమైన విషయమని మోహిత్‌రెడ్డి తెలిపారు. యువత కోసం జాబ్ మేళాలు ఏర్పాటు చేసి ఉద్యోగ అవకాశాలు కల్పించారని, క్రీడాకారులను ప్రోత్సహించాలని, ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లోని యువతలో దాగిఉన్న క్రీడా స్ఫూర్తిని వెలికి తీసేందుకు క్రికెట్ టోర్నమెంట్లు నిర్వహించి బహుమతులు ప్రదానం చేస్తున్నారని తెలిపారు. పెళ్లి కానుక పేరుతో బంగారు తాళిబొట్టు, వెండి మెట్టెలు, భాసికాలు, పట్టు బట్టలు, తిరుమల శ్రీవారిప్రసాదం, ముస్లింలకు బంగారు నల్లపూసల దండ, బట్టలు, స్వీట్స్, గ్రీటింగ్స్ అందజేస్తున్నారని తెలిపారు. పండుగలకు కానుకలు, ముస్లింలకు రంజాన్ తోఫా, క్రైస్తవులకు క్రిస్మస్ కానుకలను తన సొంత నిధులతో అందించడం గర్వించదగ్గ విషయమని కొనియాడారు. ముఖ్యంగా ఆపద సమయాలు, ప్రకృతి విపత్కర పరిస్థితులు, కరోనా వంటి సమయాల్లో నాయకులు తమ ఇండ్లకే పరిమితం అయ్యారని ఒక్క మన ఎమ్మెల్యే మాత్రం ప్రజలంతా తన కుటుంబ సభ్యులేనని కూరగాయలు, పండ్లు, మందులు, శానిటైజర్లు, కోడిగుడ్లు, విటమిన్ ట్యాబ్లెట్లు, ఆనందయ్య మందును అందజేసి ప్రజలందరిని ఆదుకున్నాడన్నారు. ఆయన బిడ్డగా ఆయన అడుగుజాడల్లో నడుస్తూ జన్మనిచ్చిన తల్లిదండ్రులకు, నా నియోజకవర్గంలో నన్ను ఆదరించే ప్రజలు, శ్రేయోభిలాషులు గర్వపడేలా చరిత్రలో నిలిచిపోయేలా ప్రజా సేవకు అంకితమవుతానని తెలిపారు. రాబోవు సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్ ఆర్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్నానని, ప్రజలంతా మంచి మనస్సుతో ఆశీర్వదించి గెలిపించాలని కోరారు.




గజమాలతో మోహిత్‌రెడ్డిని సత్కరిస్తున్న నాయకులు, గానుగపెంటలో వైఎస్సార్ సీపీ జెండా ఆవిష్కరణ, భోజనాలు వడ్డిస్తున్న తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి

ఇదీ అభివృద్ధి

మొగరాల పంచాయతీలో రూ.6.30 కోట్లు అభివృద్ధి పనులకు కేటాయించారని, రూ.25.36 కోట్లు సంక్షేమ నిధులు మంజూరు చేశారని, మద్దినాయనపల్లిలో రూ.7.88 కోట్లతో అభివృద్ధి పనులు జరగ్గా... రూ.18.18 కోట్లు సంక్షేమ నిధులు మంజూరు అయ్యాయని తెలిపారు. గానుగపెంట పంచాయతీలో రూ.4.72 కోట్లతో అభివృద్ధి పనులు జరగగా, రూ.23.49 కోట్లు సంక్షేమ నిధులు మంజూరు అయ్యాయి. పెద్దరామాపురం పంచాయతీలో రూ.4.08 కోట్లు అభివృద్ధి పనులు జరగగా, రూ.3.81 కోట్లు సంక్షేమ పథకాల ద్వారా అందించారని వివరించారు. ప్రతీ ఇంటికి రూ.3 లక్షలు ప్రభుత్వ పథకాల ద్వారా లబ్ధి చేకూరిందని తెలిపా రు. మాజీ ఎమ్మెల్యే ఎస్ఆర్.జయదేవ్‌నాయుడు, ఎంపీపీ లోకనాథం, కన్వీనర్ నంగా నరేష్‌రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ మునీశ్వర్‌రెడ్డి, డివిజన్ అధ్యక్షుడు హరిప్రసాద్‌రెడ్డి, కపిలేశ్వర్‌రెడ్డి, భాస్కర్‌నాయుడు, సర్పంచ్‌లు గిరిరెడ్డి, మధునాయుడు, భాగ్యలక్ష్మి, బాబురెడ్డి, ఎంపీటీసీలు రాజేంద్ర, మణినాయుడు, లింగయ్యానాయుడు, పవన్‌కుమార్, లక్ష్మీసుధ, ఈశ్వర్, బాలశంకర్, నరసారెడ్డి, అమర్‌నాథ్‌రెడ్డి, తులసీరామ్, దేవ, రాజారెడ్డి, యతీశ్వర్‌రెడ్డి, సంతోష్, నరేష్, వెంకటేష్, కీర్తిశేఖర్, రవి, గురుదేవ్, వెంకటరమణారెడ్డి, జయచంద్రారెడ్డి, వేణుగోపాల్‌రెడ్డి, భూమానాయుడు, శ్రీను, చంద్రశేఖర్ పాల్గొన్నారు.

గడప గడపలో సంక్షేమ వెలుగులు


చెవిరెడ్డి హర్షిత్‌రెడ్డికి ఘన స్వాగతం పలుకుతున్న నేతలు, మహిళలు

- అడుగడుగునా హారతులతో అపూర్వ స్వాగతం
- జనంతో మమేకమైన చెవిరెడ్డి హర్షిత్‌రెడ్డి

చంద్రగిరి: సీఎం జగనన్న ప్రభుత్వం ఇచ్చిన సంక్షేమ పథకాలు, ఎమ్మెల్యే చెవిరెడ్డి చేసిన అభివృద్ధి పనులపై గడప గడపలో ఆనందం వెల్లివిరిసింది. అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పథకాలు లబ్ధి పొందిన వారంతా సంక్షేమ సారథికే మరోసారి పట్టం కడుతామంటూ స్పష్టం చేస్తున్నారు. కరోనా సమయంలో చెవిరెడ్డి చేసిన మేలు జీవితాంతం గుర్తు పెట్టుకుంటామని, వచ్చే ఎన్నికల్లో ఆయన బిడ్డ చెవిరెడ్డి మోహిత్ రెడ్డిని ఆదరిస్తామంటూ గ్రామస్తులు హామీ ఇచ్చారు. మండల పరిధిలోని చిన్నరామాపురం పంచాయతీ పరిధిలో ఎంపీపీ హేమేంద్రకుమార్ రెడ్డి, జెడ్పీటీసీ చిల్లకూరి యుగంధర్‌రెడ్డితో కలసి గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి తనయుడు చెవిరెడ్డి హర్షిత్‌రెడ్డి గురువారం నిర్వహించారు. ముందుగా యల్లంపల్లి గ్రామంలోని గ్రామ దేవతలకు ప్రత్యేక పూజలు చేసిన తరువాత ప్రతి ఇంటికీ వెళ్లి లబ్ధిదారుల సంక్షేమ జాబితాను అందించారు. ఆ తర్వాత గ్రామంలో చేసిన ప్రగతి పనులను వివరిస్తూ ఇంకా ఏదైనా చేయాల్సిన పనులు ఉంటే వాటిని తన వెంట తెచ్చుకున్న పుస్తకంలో రాసుకుని సంబంధిత అధికారులతో చర్చించి పరిష్కారం దిశగా చర్యలు తీసుకున్నారు. చంద్రగిరి ఎంపీపీ హేమేంద్రకుమార్ రెడ్డి, ఎంపీడీవో బాలాజీ నాయక్‌లతో పాటు పలువురు ప్రభుత్వ అధికారులు కూడా ఆ కార్యక్రమంలో పాల్గొని చిన్నపాటి సమస్యలకు అక్కడికక్కడే పరిష్కారం చూపించారు.

మోహిత్ అన్నను ఆదరించండి

ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి గడచిన ఐదేళ్లలో చేసిన ప్రగతి పనులు యథావిధిగా కొనసాగాలంటే తన అన్నయ్య చెవిరెడ్డి మోహిత్‌రెడ్డిని ఎమ్మెల్యేగా గెలిపించాలని చెవిరెడ్డి హర్షిత్‌రెడ్డి గ్రామస్తులకు విన్నవించారు. జగనన్న ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలతోపాటు ప్రగతి పనులను గుర్తు చేసుకుని ప్రతి ఒక్కరు మరోసారి జగనన్నను ముఖ్యమంత్రిని చేసుకోవాలని, చంద్రగిరిలో చెవిరెడ్డి మోహిత్‌రెడ్డిని ఎమ్మెల్యేగా ఎన్నుకోవాలని అభ్యర్థించారు. చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి చేసిన విజ్ఞప్తికి ప్రతి ఒక్కరూ తప్పకుండా గెలిపించుకుంటామని మాట ఇచ్చారు. ఈ సందర్భంగా సర్పంచ్ రాగిణి సాగర్, యువ నాయకుడు మదన్‌మోహన్ రెడ్డి, ఎంపీటీసీ రాజయ్యలు చెవిరెడ్డి హర్షిత్ రెడ్డికి ఘన స్వాగతం పలికి, గజమాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ కొటాల చంద్రశేఖర్ రెడ్డి, డివిజన్ అధ్యక్షుడు బోస్ చంద్రారెడ్డి, కుప్పిరెడ్డి భాస్కర్‌రెడ్డి, పసల నాగరాజు, శ్రీనివాసులురెడ్డి, వినోద్, శ్రీధర్, విజయ, నాగరాజు, ప్రశాంత్, శ్రీకాంత్, ప్రవీణ్, ఈశ్వర్, కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

ఎంబీయూలో వర్క్‌షాప్


కార్యక్రమంలో మాట్లాడుతున్న సింగపూర్ ప్రొఫెసర్ డాక్టర్ నరసింహన్ సుందరరాజన్

చంద్రగిరి: మోహన్‌బాబు యూనివర్సిటీ(ఎంబీయూ) దాసరి ఆడిటోరియంలో రీసెర్చ్ మెథడాలజీ, పబ్లికేషన్ ఎథిక్స్ అనే అంశంపై మూడు రోజుల వర్క్‌షాపును గురువారం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సింగపూర్‌లోని నేషనల్ టెక్నలాజికల్ యూనివర్సిటీ ప్రొఫెసర్ డాక్టర్ నరసింహన్ సుందరరాజన్ పాల్గొన్నారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ.. పరిశోధన అనేది ఒక మహా యజ్ఞమని అది రోజంతా పట్టుదల, దీక్షతో సాధన చేస్తే గాని కొన్ని సంవత్సరాలకు సిద్ధిస్తుందన్నారు. విశిష్ట అతిథిగా విచ్చేసిన మైసూరు జేఎస్ఎస్ సైన్స్ అండ్ టెక్నాలజీ యూనివర్సిటీ ప్రొఫెసర్ డాక్టర్ ఆనంద్ మాట్లాడుతూ.. పట్టుదలతో శ్రమించి చేస్తేనే పరిశోధక విద్యార్థి తన మేధస్సును పెంపొందించుకోలేడని తెలిపారు. ఎంబీయూ వీసీ ఆచార్య నాగరాజ రామారావు మాట్లాడుతూ.. పరిశోధన అనేది ప్రపంచానికి ఎంతో అవసరమని, పరిశోధనలతోనే శాస్త్ర సాంకేతిక విజ్ఞానం అభివృద్ధి చెందుతుందన్నారు. తద్వారా ప్రపంచం పురోభివృద్ధికి ఇది దోహదపడుతుందని తెలిపారు. ఎంబీయూలో చేరిన పరిశోధక విద్యార్థి వినూత్న పద్ధతిలో పరిశోధన చేసి తనకంటూ ప్రత్యేకత సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ సారథి, ఏపీ, తెలంగాణ, తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాల నుంచి విద్యార్థులతోపాటు ఎంబీయూ విద్యార్థులు పాల్గొన్నారు.

పచ్చని తోరణాలు.. ఆత్మీయ పలకరింపులు


వేదాంతపురంలో ఎమ్మెల్యే సతీమణి చెవిరెడ్డి లక్ష్మికి స్వాగతం పలుకుతున్న మహిళలు

- వేదాంతపురంలో చెవిరెడ్డి లక్ష్మి పర్యటన

తిరుపతి రూరల్: ఊరంతా పచ్చని తోరణాలు..... అడుగు అడుగులో ఆత్మీయ పలకరింపులు...గడప గడపలో ప్రభుత్వ సంక్షేమ ఫలాలతో పెల్లుబికుతున్న ఆనందాల కేరింతలతో చంద్రగిరి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి సతీమణి చెవిరెడ్డి లక్ష్మికి వేదాంతపురంలో అపూర్వ ఆదరణ లభించింది. పంచాయతీ సర్పంచ్ చెరుకుల జనార్దన్ యాదవ్, ఎంపీటీసీ చెరుకుల కృష్ణవేణి, పార్టీ పంచాయతీ అధ్యక్షుడు చిరంజీవిరెడ్డి ఆధ్వర్యంలో గురువారం చెవిరెడ్డి లక్ష్మి వేదాంతపురం పంచాయతీలో గడప గడపకు ఆత్మీయ పలకరింపు కార్యక్రమాన్ని చేపట్టారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేపట్టిన సంక్షేమ కార్యక్రమాలు, ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి ఆధ్వర్యంలో చేసిన అభివృద్ధిని కరపత్రాల ద్వారా వివరిస్తూ గడప గడపకు కార్యక్రమాన్ని చేపట్టారు. ముందుగా గ్రామ దేవతలకు ప్రత్యేక పూజలు చేసిన ఆమె, అక్కడి మహిళలకు నమస్కరిస్తూ గడపగడపకు వెళ్లారు. స్థానికులతో మమేకమై జగనన్న ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలు, ఎమ్మెల్యే చెవిరెడ్డి చేసిన మేలును వివరిస్తూ వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. తమ ఇంటి ముందుకు వచ్చిన చెవిరెడ్డి లక్ష్మికి నుదుట కుంకుమబొట్టు పెట్టి సాదరంగా ఆహ్వానిస్తూ తమ కష్టాలు పంచుకున్నారు. అడగకుండానే అన్నీ ఇచ్చే చెవిరెడ్డి లాంటి నాయకుడు దొరకడం తమ అదృష్టమని, రానున్న ఎన్నికల్లో ఆయన కుమారుడు, పిలిస్తే పలికే యువ నాయకుడు చెవిరెడ్డి మోహిత్‌రెడ్డిని ఆదరిస్తామని స్థానికులు చెవిరెడ్డి లక్ష్మికి స్పష్టం చేశారు. చెవిరెడ్డి లక్ష్మి గడప గడపకు ఆత్మీయ పలకరింపు కార్యక్రమానికి రావడంతో స్థానికులు ఆమెకు పూల వర్షం కురిపిస్తూ గ్రామ శివార్ల నుంచి ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ చెరుకుల జనార్ధన్‌యాదవ్, ఎంపీటీసీ కృష్ణవేణి, పార్టీ అధ్యక్షుడు చిరంజీవిరెడ్డి, చంద్రముదిరాజ్, మాజీ ఎంపీటీసీ ప్రసాద్, రాము, గంగిరెడ్డి, గ్రామస్తులు పాల్గొన్నారు.

సంక్షేమానికి నిలువెత్తు నిదర్శనం వైఎస్సార్ సీపీ



భాకరాపేట పల్లె బాటలో ఎంపీపీ యుగంధర్‌రెడ్డి, చెవిరెడ్డి ఆకాష్‌రెడ్డి, సంక్షేమ పథకాలను వివరిస్తున్న ఎంపీపీ, చెవిరెడ్డి ఆకాష్‌రెడ్డి

- భాకరాపేటలో పల్లెబాటకు శ్రీకారం
- గడప గడపలోనూ హారతులతో స్వాగతం

భాకరాపేట: సంక్షేమానికి నిలువెత్తు నిదర్శనం జగనన్న అని చిన్నగొట్టిగల్లు ఎంపీపీ బాలం యుగంధర్‌రెడ్డి, చెవిరెడ్డి ఆకాష్‌రెడ్డి పేర్కొన్నారు. గురువారం చిన్నగొట్టిగల్లు మండలం భాకరాపేట పంచాయతీలో పల్లెబాట కార్యక్రమాన్ని స్థానిక సర్పంచ్ సాకిరి భూపాల్ ఆధ్వర్యంలో చేపట్టారు. పల్లె బాటలో ఇంటింటికి వెళ్లిన ఎంపీపీ , సర్పంచ్, వైఎస్సార్ సీపీ నాయకులకు ఘన స్వాగతం పలుకుతూ హారతులు పట్టారు. ఈ సందర్భంగా ఎంపీపీ యుగంధర్‌రెడ్డి, చెవిరెడ్డి ఆకాష్‌రెడ్డి గడప గడపకు వెళ్లి జగనన్న చేపట్టిన సంక్షేమ పథకాలు అందుతున్నాయా అంటూ ఆరా తీశారు. సచివాలయ సిబ్బంది, వలంటీర్లు అందుబాటులో ఉన్నారా అంటూ గ్రామ ప్రజలను అడిగారు. స్థానిక ప్రజలు సచివాలయ వ్యవస్థ, వలంటీర్లు వచ్చినప్పటి నుండి ఆఫీసులు చుట్టూ తిరిగే పని లేకుండా పోయిందని, తమ పనులు తాము చేసుకుంటున్నామని, మంచి మనుస్సుతో మంచి పాలన జగనన్న అందిస్తున్నాడంటూ ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు. సర్పంచ్ సాకిరి భూపాల్, జెడ్పీటీసీ స్వరూప, పార్టీ మండల అధ్యక్షుడు కొండారెడ్డి, ఖదీర్‌అహ్మద్, డివిజన్ పార్టీ అధ్యక్షుడు గురుశంకర్, ఉమామహేశ్వర్‌రెడ్డి, అక్బర్, పార్టీ నాయకులు మహేంద్రరెడ్డి, సుబ్రమణ్యం, నాగప్ప, సావిత్రి, కళావతి, రమణ, మణి, రాము, పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.